విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 24, ఏప్రిల్ - 2024 4 పేజీలు

పద్మ విభూషణ్' అందుకున్న వెంకయ్య నాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా భారత మాజీ ఉపరాష్ట్రపతివెంకయ్య నాయుడు.పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.75 ఏళ్ల వెంకయ్య నాయుడు తన 46 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, బీజేపీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా, ఉప రాష్ట్రపతిగా విభిన్నహోదాల్లో పనిచేశారు.2017 నుంచి 2022మధ్యకాలంలోభారత 13వ ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన వెంకయ్య నాయుడు గ్రామీణా భివృద్ధిశాఖ మంత్రిగానూ పనిచేశారు.2014 నుంచి 2017 వరకు మోదీ మంత్రివర్గంలో పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.2002 నుంచి 2004 వరకూ బీజేపీజాతీయ అధ్యక్షుడిగానూ సేవలందించారు. దేశంలో వివిధ రంగాల్లో విశిష్టసేవలు అందించిన ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను అందించారు.ఈ ఏడాది ఐదుగురికి పద్మవిభూషణ్, 17మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది కేంద్రం. ఢిల్లీ వేదికగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ అవార్డును వెంకయ్య నాయుడు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుకు పలువురు అభినందనలు తెలిపారు.

అక్రమరవాణాపై ప్రత్యేక దృష్టిపెట్టండి :కలెక్టర్ ఎం.హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:సార్వత్రికలఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లోఎన్నికల సందర్భంగా జిల్లాలో మద్యం,నగదు అక్రమ రవాణా జరగకుండా తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం సరఫరాను అరికట్ట దానికి అక్రమ మద్యం డంప్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. మద్యం షాపుల విక్రయాలపై నిఘా పెంచాలన్నారు. ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా బస్టాండ్ లవద్ద,రైల్వే స్టేషన్ లవద్ద తనిఖీలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ కొరియర్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలో నిత్యావసర వస్తువుల బల్క్ లావాదేవీలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. జాతీయ రహదారిపై నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా వాహనాలు తనిఖీలు ముమ్మరం చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీస్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ఎస్ఎస్ టిటీమ్ లువిస్తృతంగా తనిఖీలుచేపట్టాలన్నారు.జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రతివాహనాన్ని తనిఖీలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, అదనపు ఎస్పి సౌజన్య, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్ర,ఎక్సైజ్ శాఖ ఇఎస్ కె.నాగ మల్లేశ్వరరెడ్డి, సెబ్ అధికారి బాబు శ్రీధర్, జిఎస్ టి జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్, ఇ.వి.ఎం నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎల్ డి.ఎంప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సొంత జిల్లాలో పోటీ చేయడం నా అదృష్టం

నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి నామినేషన్‌లో ఉద్వేగం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా వి.విజయ సాయిరెడ్డి మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి నారాయణ్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నేల తల్లి రుణం తీర్చుకునే అవకాశం కల్పించినందుకు మా పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, భారతమ్మకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ రోజు నా జీవితంలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని, సొంత జిల్లాలో పార్లమెంట్ స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జీవితంలో గొప్ప రోజుగా భావిస్తున్నానని ఉద్వేగానికి గురయ్యారు. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికలతో ప్రారంభమైన నెల్లూరు పార్లమెంట్ గడిచిన72 సంవత్సరాల్లో 10మంది మహనీయులను లోక్‌సభకు పంపించిందన్నారు. అటువంటి స్థానానికి పోటీచేసే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజకీయ దిగ్గజం బెజవాడ రామచంద్రారెడ్డితో మెదలైన నెల్లూరు లోక్‌సభ ఎంపీల జాబితాలో నా పేరు చేరనుండడంతో ఇక్కడి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. 2009 నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మేకపాటి రాజమోహన్ రెడ్డి , 2019 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి బాటలో నడుస్తానని తెలిపారు. ఆధునిక ప్రజాతంత్ర భారతంలో అనేక మంది పెద్దలు, ప్రముఖ దురంధరులు ఎన్నికైన పెద్దల సభకు తాను 8 ఏళ్లుగా రాష్ట్ర దేశ ప్రజలకు అనేక విధాలుగా సేవచేసిన అవకాశం దక్కించుకున్నానని అన్నారు. 2016 నుంచి రాజ్యసభకు కొన్నేళ్లుగా పార్లమెంటరీ పార్టీ నేతగా సేవ చేసి, 2024 జూన్ నుంచి నెల్లూరు ఎంపీగా కొత్తహోదాతో పార్ల మెంట్లో ప్రవేశిస్తానని ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని అన్నారు. ఆడిటర్‌గా మొదలైన నా ప్రస్థానం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఆ భగవంతుని వల్ల నాకు కలిగిందని పేర్కొన్నారు. ఈ నామినేషన్ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్ రావు, ఆదాల ప్రభాకర్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ మేరకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లోని ప్రజలందరి ఆశీస్సులు కావాలని, మీకు సేవచేసుకునే అవకాశం కల్పిం చాలని కోరారు. అంతకు ముందు రామ్మూర్తి నగర్ లోని తన క్యాంపు కార్యాలయంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నెల్లూరు పార్లమెంట్ స్థానానికి నామినేషన్ వేస్తున్న విజయసాయి రెడ్డికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వ మత గురువులు ప్రత్యేక ప్రార్ధనలతో ఆశీర్వ దించారు.

మరోసారివైసీపీ ప్రభుత్వం వస్తే యువతకు భవిష్యత్తు ఉండదు:నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైసీపీ ప్రభుత్వమేమరోఐదేళు కొనసాగితే యువత భవిష్యత్ అంధకారం లోకి వెళిపోతుందని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. ఆయన టీడీపీ,బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసినెల్లూరు 4వ డివిజన్ సత్య నారాయణ పురం, శ్రీనివాస నగర్ 3వీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా,ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరంనారాయణ మీడియాతో మాట్లాడుతూ ఏడివిజన్‌కెళ్లినా ప్రజలనుంచి అనూహ్యస్పందనవస్తుందన్నారు.2014 నుంచి 2019వరకు ఈ డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు.అదే విధంగా మైపాడు గేటు వద్ద మంచి ఘాట్ నిర్మించామన్నారు. అది కట్టమని ఎవరూ అడగలేదని దేవుడి కార్యక్రమం తెప్పోత్సవాన్ని ప్రతీ ఏడాది ఎంతో వైభవంగా నిర్వహిస్తారన్న ఉద్దేశంతో టీడీపీ హయాంలోనే ఘాట్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే దోమలు లేని నగరంగా తీర్చిదిద్దాలని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, దుమ్ము లేని సిటీగా చేయాలని ఎండ్ టూ ఎండ్ రోడ్లు అద్భుతంగా వేశామన్నారు. ఇవన్నీ నన్ను అడగలేదని, కానీ ప్రజల కోసం చేశామని.. అందుకనే ఆ అభివృద్ధి పనులన్నింటిని ప్రజలు బాగా గుర్తు పెట్టుకున్నారన్నారు. ఎక్కడకెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి లేకపోతే యువత భవిష్యత్ శూన్యమన్నారు. ఏ ప్రభుత్వమైనా, పిల్లల భవిష్యత్‌ను

2

అట్టహాసంగా ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్

భారీ ర్యాలీలో కదంతొక్కిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరులో ప్రజాభిమానం వెల్లువెత్తింది... జనసంద్రం ఉప్పొంగింది. బీభత్సమైన ఎండ కాస్తున్నా, ఏమాత్రం లెక్క చేయక ఇంటూరి నాగేశ్వరరావు కోసం జనవాహిని అశేషంగా తరలివచ్చింది. దుర్మార్గ వైసీపీ ప్రభుత్వంపై దండయాత్రకు మేముసిద్ధం అనేలా... అన్ని వర్గాల ప్రజలు నామినేషన్ మహోత్సవానికి స్వచ్ఛందంగా కదిలివచ్చి ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపారు. తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమి తరపున కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ మంగళవారం అట్టహాసంగా సాగింది. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీస్సులతో... సబ్ కలెక్టర్ కార్యాలయంలో సరిగ్గా 2.19 గంటలకు ఆయన నామినేషన్ సమర్పించారు. నాగేశ్వరరావు భార్య సౌజన్య కూడా మరో నామినేషన్ దాఖలు చేశారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు.

పూజలు.... ప్రార్థనలు ..

ఉదయం కందుకూరు మండలం మహాదేవపురం గ్రామంలో, శ్రీ అంకమ్మ తల్లికి ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు మొదట పూజలు నిర్వహించారు. తరువాత పెద్దబజారులోని వినాయకుడు, రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం.... తర్వాత కనిగిరిరోడ్డులోని అయ్యప్ప, ఆంజనేయస్వామి ఆలయాల్లో నాగేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద మసీదులో దువా, టౌన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

పార్టీ ఆఫీసు నుంచి ర్యాలీ ప్రారంభం...

ఉదయం 9 గంటలకే పార్టీ కార్యాలయంవద్ద ప్రజల తాకిడి మొదలైంది. జనసందోహం మధ్య పదిన్నర గంటలకు నామినేషన్ ర్యాలీ మొదలై... పామూరు బస్టాండ్, ఎన్టీఆర్ విగ్రహం సెంటర్, అంకమ్మ గుడి వరకు చేరుకునేసరికి మూడు గంటలకు పైగా సమ యం పట్టింది. అక్కడి నుంచి పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్

2

వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం : కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని కావలి ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) జగన్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. నవరాత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం దగదర్తి మండలంలోని వెలుపోడు, మబ్బుగుంట పాలెం, కామినేని పాలెం, కాట్రాయపాడు, లింగాల పాడు ధర్మవరం గ్రామాల్లో మాలేపాటి సోదరుల ఆధ్వర్యంలో కావ్య క్రిష్ణారెడ్డి పర్యటించారు. ప్రతీ గ్రామంలో మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. కాట్రాయపాడులో తెలుగు తమ్ముళ్లు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. గ్రామాల్లోని టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, వృద్ధులు, ప్రతి ఒక్కరినీ కలిసిన ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతూ తన ప్రచారాన్ని కొనసాగించారు. మే 13న జరిగే ఎన్నికల్లో కావలి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామాల్లోని సమస్యలు ప్రస్తావించిన క్రిష్ణారెడ్డి, అధికారం లోకి రాగానే అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు అంతమొందించడానికి టీడీపీకి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి సంపాదనపై మోజు తప్ప నియోజకవర్గంపై ప్రేమ లేదని విమర్శించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రతాప్ రెడ్డి ఏమి చేశారో ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే మన ఆస్తులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడపడానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావలసిన అవసరం ఉందన్నారు. వైసీపీకి ఓటేసి మరోసారి మోసపోవద్దని కోరారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా చేసుకుందామని తెలిపారు. చంద్రబాబు అధికారం లోకి వస్తే పెన్షన్ రూ.4000 ఇవ్వడం జరుగుతుందని, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, సంవత్సరా

2

యువతకు భవిష్యత్తు ఉండదు:నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి పెట్టుకొని, అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన తప్ప మరేమి లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వమే మరో ఐదేళ్ల కొనసాగితే, పిల్లల భవిష్యత్ పూర్తిగాఅంధకారంలోకి వెళ్లిపోతుందన్నారు. పేదలు, నిరుపేదలు అభివృద్ధి చెందాలంటేవారందరికి నాణ్యమైన విద్య ను అందించేలా చూడాలన్నారు. అలాగే వారి స్కిల్ డెవలప్ చేయించాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద, చిన్న చిన్న పనులు చేసుకునే వారికి పరికరాలుఅందించి వారిఆర్థకాభివృద్ధికి అండగా నిలిచామని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఖచ్చితంగా నిరుపేదల స్కిల్ డెవలప్ మెంట్ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారని మా ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం : కావ్య క్రిష్ణారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, 18 ఏళ్ళు నిండిన ఆడ బిడ్డలకు నెలకు 1500 ఇవ్వడం, రైతులకు సంవత్సరానికి రూ.20000 అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, పులి శీనయ్య, శ్రీహరి నాయుడు, దగదర్తి మండల బీజేపీ అధ్యక్షుడు గోపిశెట్టి ప్రసాద్, జనసేన అధ్యక్షులు వెంకట్, తాల్లూరి సుధాకర్ నాయుడు, తాల్లూరి మోహన్ రావు, కంచర్ల దయాకర్, కొండపనాయుడు, తెలుగు యువత అధ్యక్షులు చల్లా అశోక్ యాదవ్, బొలిగార్ల వెంకటరత్నం, చల్లా శ్రీహరి, బొట్ట మల్లికార్జున, పోలుబోయిన సునీల్, పిలిమిట్ల భాస్కర్, నాగేశ్వరరావు, చక్రపాణి, మల్లికార్జున, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం వరకు జరిగిన ర్యాలీకి జనం పోటెత్తారు. జనసేన, ఎమ్మా ర్పీఎస్ కార్యకర్తల నినా దాలతో హోరెత్తించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు నాగేశ్వర రావు పూల మాలవేసి నివాళులర్పిం చారు. అక్కడి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, పట్టణపార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, జనిగర్ల నాగరాజు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు పులి మల్లికార్జునరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఘట్టమనేని హరిబాబు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, గొట్టిపాటి హరికృష్ణ, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, గుళ్ళా శ్రీను, రెబ్బవరపు మాల్యాద్రి, రాయ పాటి శ్రీనివాసరావు, బండారు సోమరాజు, షేక్ నాయబ్ రసూల్, నాదెళ్ల వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్ , చీదెళ్ల వేణు, మద్దసాని కృష్ణ, షేక్ మున్నా, పొడపాటి మహేష్, ముచ్చు లక్ష్మీరాజ్యం, జొన్నలగడ్డ రమణమ్మ, ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, జనసేన నాయకులు దేగల దొరస్వామి నాయుడు, గోకరాజు మదన్, బిజెపి నాయకులు ఉన్నం భాస్కరరావు, జొన్నాదుల రాఘవులు వరప్రసాద్, గ్రామ పార్టీల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని మంగళవారం స్థానిక మండల విద్యాధికారి(1) షేక్ మస్తాన్ వలి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యాల లోని పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడం జరిగినదని ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎండల బారిన పడకుండా వీలైనంతవరకు ఇంట్లోనే ఉంటూ ఆరోగ్యంగా ఆనందదాయకంగా ఉండాలని కోరారు అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు ఈరోజు విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందజేసి వేసవి సెలవుల్లో వారి అభ్యసన పఠన సామర్థ్యాలు మెరుగుపడే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వాలని చెప్పారు. వేసవి సెలవుల దృష్ట్యా అన్ని యాజమాన్యాల లోని పాఠశాలలో ఎటువంటి తరగతులు నిర్వహించిన ప్రభుత్వ నిబంధన మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు బయట తిరగకుండా, ఈతకు నీటి గుంటలు మరియు బావులు దగ్గరకి వెళ్లకుండా ఉండేటట్లు తగు సూచనలు ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులకు చరవాణి ద్వారా తెలియజేయాలని చెప్పారు.

నెల్లూరు సిటీకి సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి ఇండియా బ్లాక్ పక్షాలు కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, వి.సి.కె పార్టీలు బలపరిచిన "సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ మూలం రమేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు బోసు బొమ్మ వద్ద నుండి వి.ఆర్.సి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పూరు రాజు నెల్లూరు రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఫయాజ్ లతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం. ఏ. గఫూర్,సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ నగర కార్యదర్శి అరిగేలా నాగేంద్ర సాయి సీనియర్ నాయకులు వి రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవ కుమార్ రెడ్డిసిపిఎంనాయకులు మాజీ ఎమ్మెల్సీవితపు బాలసుబ్ర మణ్యం, మాదాల వెంకటేశ్వర్లు రాజగోపాల్, మోహన్ రావు కత్తి శ్రీనివాసులు, కే అజయ్ కుమార్ పలువురు యువజన విద్యార్థి కార్మిక సంఘం నాయకులు ఆమ్ ఆద్మీ, కార్యకర్తలు వేలాదిమంది తరలివచ్చారు. నెల్లూరు నగర వీధుల్లో కదం తొక్కిన ఎర్ర దండు. ఏబీఎం స్కూల్ కాంపౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ నెల్లూరు నగరంలోని విఆర్ కాలేజీ ఉదకల అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర- మనుబోలు:మనుబోలు మండలం లక్ష్మీనరస పురం గ్రామంలో హనుమాన్ జయంతి రోజైన మంగళవారం నాడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. విగ్రహ నిర్మాణం నుండి ప్రతిష్ట వరకు కాగితాలపూరు ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందారు .అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఉప్పలపాటి రమేష్ నాయుడు వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్ ,పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జలదంకి వైసిపి నేతల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర- జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లోని ప్రధాన గ్రామం తో పాటు పలు కాలనీ లలో వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్కా మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ మే 13న జరిగే ఎన్నికలలో ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. జగనన్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, వైసిపి పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండవ రోజు మంగళవారం ఈ ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో కొర్శ పాటి రామిరెడ్డి ,సురే శేషారెడ్డి , నోటి వెంకటరెడ్డి, పలువురు నేతలు ,పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా యువనేత రామిరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన జిల్లా బిజెపి యువనేత కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి కు బిజెపి నాయకులు ఘన సన్మానం చేశారు. బిజెపి జిల్లా అధిష్టానం రామిరెడ్డిను కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో మంగళవారం ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా పూలమాల శాలువా కప్పి బిజెపి శ్రేణులు సత్కరించాయి. ఈ సందర్భంగా రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ లో వచ్చిన అనతి కాలంలోనే జిల్లా కార్యవర్గ సభ్యులుగా పదవి ఇచ్చిందని పదవికి తగ్గట్టుగా వన్నెతెచ్చే విధంగా తాను ముందుకు సాగుతానని తెలిపారు. బిజెపి పార్టీ విజయమే లక్ష్యంగా తాను పనిచేయడం జరుగుతుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలను కలుపుకొని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా బిజెపి నేత బోలా శీను, చిన్న వెంకయ్య ,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 26న మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-జలదంకి :ఈనెల 26 వ తేదీన జలదంకి మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు జలదంకి ఎంపీడీవో కే.రామ చంద్రయ్య తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. వేసవిలో పంచాయతీలలో తాగునీటి విషయంలో చర్యలు, ఉపాధి హామీ కూలీలకు పనుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చలు జరుగుతాయి అన్నారు. ఎన్నికల నియమావళికి లోబడి ఈ సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఐదోరోజునామినేషన్ల వెల్లువ

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఐదో రోజు మంగళవారం పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.జిల్లావ్యాప్తంగా అసెంబ్లీ నియోజక వర్గాలకు 36 మంది అభ్యర్థులు 44 సెట్లు, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి ఐదుగురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.నెల్లూరు పార్ల మెంటు స్థానానికి వైయస్సార్సీపి అభ్యర్థిగా వేణుంబాక విజయ సాయిరెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా వేణుంబాక సునంద రెడ్డి నామినేషన్ పత్రాలను నెల్లూరు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హరి నారాయణన్ కు అందజేశారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గౌస్ మొహిద్దిన్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా ఇంటూరినాగేశ్వరరావు, ఇంటూరి సౌజన్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా రామిశెట్టి వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా టి కృష్ణ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మధులతకు అందజేశారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తరపున మరో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఫయాజ్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా శ్రీరాములు నామినేషన్ పత్రాలను అందజేశారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఐ (మార్క్సిస్ట్)మూలంరమేష్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అవధానం సత్య సాయి, దాసరి గౌతమ్, వేలూరు రంగారావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ కు అందజేశారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులుగా ప్రసాద్, బిరదవోలు మస్తానయ్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు అందజేశారు.ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోము అనిల్ కుమార్ నామినేషన్ పత్రాలనురిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్కుఅందజేశారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కిడింపాటి అనిల్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్‌కు అందించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

టీడీపీలో చేరిన మనుబోలు మండల నేతలు

సోమిరెడ్డి సమక్షంలో భారీ చేరికలు

విశాలాంధ్ర- మనుబోలు:మనుబోలు మండలంలో వైకాపా నాయకులు సోమిరెడ్డి సమక్షంలో మంగళవారం పసుపు కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కాక వైసీపీకి షాక్ తగిలింది.వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు అడపాల శివకుమార్ రెడ్డి టిడిపి కండువా కప్పుకున్నారు.మంగళవారంనెల్లూరు వేదయపాళెం సోమిరెడ్డి నివాసంలో శివకుమార్ రెడ్డి కు సోమిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గ్రామ రాజకీయాలపై పలు విషయాలను చర్చించారు. గ్రామంలో టిడిపి మెజార్టీ వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తానని అడపాల సోమిరెడ్డి కు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ మెజార్టీ ఏ రక్షంగా ముందుకు సాగడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. త్వరలో వెంకన్నపాలెం గ్రామంలో జరిగే సోమిరెడ్డి పర్యటనలో విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. అంతేకాకుండా జట్ల కొండూరు నుండి మాజీ కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ వెందోటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలోపలు కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరారు, బద్దెవేలు గ్రామ సీనియర్ నాయకులు శానంపూడి సురేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో, అక్కంపేట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పసుపు కండువా కప్పుకునిటీడీపీలో చేరారు.

9వ మైలు సెంటర్లో చలివేంద్రం ప్రారంభించిన వంటేరు...

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని 9వ మైలు సెంటర్లో కావలి - ఉదయగిరి రోడ్డు పక్కన చలివేంద్రంను కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. వంటేరు అనుచరులు ,స్థానిక నివాసి గంగ పట్ల మాల కొండయ్య వారి తల్లిదండ్రులు స్వర్గీయ గంగ పట్ల కొండయ్య, పుల్లమ్మ దంపతుల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ నుంచి కావలి, ఉదయగిరి, కొండాపురం తదితర ప్రాంతాలకు వెళ్లాలన్నా, బ్రాహ్మణక్రాక, చామదల కృష్ణాపాడు, సోమవరపాడు తదితర గ్రామాల నుండి ప్రయాణికులు ఇక్కడకు వస్తారు. ప్రస్తుత వేసవి లో ఎండలు ఎక్కువ కావడంతో నిలిచేందుకు నీడ లేక, తాగేందుకు చుక్క నీరు లేక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. ఈ పరిస్థితులు గమనించిన మాల కొండయ్య తన వంతు సాయంగా చలివేంద్రం తోపాటు, ప్రయాణికులు నిలుచు నేందుకు తాటి ఆకులతో షెల్టర్ నిర్మించారు. మాల కొండయ్య కు వంటేరు వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదగా చలివేంద్రాన్ని, టిడిపి సీనియర్ నాయకులు జయ చంద్రారెడ్డి చేతుల మీదగా షెల్టర్ ను ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి, జయ చంద్రారెడ్డి లు మాల కొండయ్య చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ క్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్, స్వర్ణ కొండప నాయుడు, వల్లెపు ఏడుకొండలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మొదటి స్థానం సాధించిన విద్యా ర్థులకు నగదు బహుమానం

14

విశాలాంధ్ర - రాపూరు : జరిగిన 10 వతరగతి పరీక్షలలో రాపూరు మండలం లోని గోనుపల్లి పాఠశాలలో ఉతీర్ణు లైన విద్యార్థులకు బహుమ తులు స్వీట్లు పంపిణి చెయడం జరి గిందని ప్రధానోపాధ్యాయులు అచా ర్య నాగేంద్ర కుమార్ తెలియజెసారు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన గోనుపల్లి ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయులు ,ప్రధానోపా ధ్యాయులు, పెరెంట్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, గ్రామపెద్దలు రవీంద్ర రెడ్డి ని రాపూరు మండల విద్యాశాఖాధికారి 2 యస్ కె జిలానీ భాషా ప్రశంసలు కురిపించారు.విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు వ్రాసి మం చి ఫలితాలు సాధించి పాఠశాల కు మంచి పేరు తెచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానికులు మండల వ్యవసాయ సల హ మండలి చెర్మన్,ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దెవస్థాన పాల కవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీం ద్రారెడ్డి మొదటి స్థానం పోందినవల్లు రికి నగదు బహుమతిగా పంపిణి చెసారు బత్తల వర్ష 529 రూ 3 వేలు తురకా చరణ్500,రూ 2000:పూస లు హేమలత 477, రూ1500బీ గుం జి చందు 450 రూ 1000 నగదు బహుమతులుగా అందజెసారు. ఉన్నత పాఠశాల ప్రారంబించిన మొదటి సంవత్సరంలోనే 60% ఫలితాలు సాధించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కు అభినందనలు తెలిపారు. వారికి పాఠశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తరుపున మా కృతజ్ఞ తలు తెలియజెసిన ఆచార్య నాగేం ద్ర కుమార్ ప్రధానోపాధ్యాయులు.

తండ్రి కోసం తనయ ..ఎన్నికలో తండ్రి విజయమే లక్ష్యం

ఆకట్టుకుంటున్న ఆదాల హిమబిందు ప్రచారం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : మండువేసవిలో ఎన్నికలు ముంచుకొచ్చాయి. అన్ని పార్టీలకు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ నేపథ్యంలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు కూడా ప్రచారం బరిలోకి దిగారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె హిమబిందు తన తండ్రి కోసం పడుతున్న కష్టానికి ప్రతి ఒక్కరూ శభాష్ అనాల్సిందే. ప్రతిరోజు హిమబిందు ఏదో ఒక ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూనే ఉన్నారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి మితభాషి. ఆయన కుమార్తె హిమబిందు మాత్రం తన వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ప్రజల్లో కలిసిపోయి వారు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెబుతూ తన తండ్రికి ఓట్లేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఆమె ప్రచార శైలి ప్రజలను ఆకట్టుకుంటోంది. అందరూ నాయకులను కలుపుకొని పోయి ప్రచారం నిర్వహించడం ఆమె స్టైల్. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి తండ్రి విజయానికి విశేష కృషి చేస్తోంది. ఎండలు మండిపోతూ ముఖంపై చెమట చుక్కలు కిందికి జారుతున్న వెనుకడుగు వేయడంలేదు. తండ్రి విజయ లక్ష్యం ముందు మండు టెండ ఆమెకు ముందు చల్లని గాలి వలె మారిపోయింది. ప్రతీ రోజూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ, మళ్లీ సాయంత్రం నుండి రాత్రి వరకూ రూరల్ నియోజకవర్గంలోని ఏదో ఒక ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూనే ఉంది. గడప గడపకూ వెళ్లి తన తండ్రి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తుంది. అభివృద్ధి విషయంలో తన తండ్రి తరపున తానే భరోసాగా ఉంటానని హామీ ఇస్తున్నారు. ప్రచారంలో ఆమె పడుతున్న కష్టం చూస్తే గానీ అర్థం కాదు. ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతోంది.

12వ డివిజన్లో ప్రచారం

మంగళవారం ఆదాల హిమబింధు 12వ డివిజన్లో ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ స్రవంతితో కలిసి సౌత్ రాజుపాళెం గిరిజన కాలనీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సమస్యల పరిష్కారానికి తాను హామీగా ఉంటానని భరోసా ఇచ్చారు. గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, దాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. అవసరమైతే తన తండ్రి తరపున తానే రంగంలోకి దిగి మీకోసం వస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వదులుకోరు.. అంటూ ఆదాల హిమబింధు ప్రజలకు చెప్పుకుంటూ ముందుకు వెళ్లారు. స్థానికులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి, తమ అభిమానాన్ని చాటుకున్నారు.

పల్లాపు రాముకు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి ఉన్నత పాఠశాలలో డెప్యుటేషన్/వర్క్ అడ్జస్ట్ మెంట్ పై డిసెంబర్ ఒకటి 23నుండి ఏప్రిల్ 22-24వరకు పనిచేసి, నేడు గోనుపల్లి ఉన్నత పాఠశాల నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా పల్లాపు రాము (గణిత నిపుణులు) కి ఆత్మీయ సన్మానం ఘనంగా సత్కరించినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ తెలియజెసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోపూరు ప్రసన్న, వైస్ చైర్మన్ బెల్లంకొండ ఉషా పాల్గొన్నారు. భాగ్యలక్ష్మి ,విజయమ్మ, దేవి (తెలుగు), విజయలక్ష్మి (హిందీ) ,రామమ్మ (సైన్స్), పరంధామయ్య (సోషల్), ఇంగ్లీష్ బ్రదర్స్ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, తెగచెర్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ప్రసాద్, కోటేశ్వరరావు, సునీత,లక్ష్మీ ప్రసన్న కుమార్ (గుండవోలు కాంప్లెక్స్), నరసింహులు, కో-ఆర్డినేటర్ కుద్దూస్ పాల్గొ న్నారు.

ఎస్సి కాలనీలో 10 తరగతి ఉత్తీర్ణులైన నందిని, హరినాథ్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని అక్కమాపురం ఎస్సి కాలనిలో కూలి పనులకు పోయి పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. వాళ్ళ భవిషత్ బాగుండాలని రాత్రింబవళ్ళు కష్టపడి చదవించి 10 తరగతి ఉత్తీర్ణులను చేశారు. విద్యార్థులు ఎస్ సి కులానికి చెందిన తండ్రి కాకి మస్తాన్, తల్లి రమాదేవిల కూతురు కాకి నందిని. బిక్కిరి గురుకుల పాఠశాలలో 10వతరగతి చదువుతు 600కి 501 మార్క్ సాధించింది. అదేవూరుకు చెందిన దాసరి సుబ్రహ్మణ్యం కుమారుడు హరినాథ్ గూడూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతు 600కి 450 మార్క్‌లతో ఉత్తీర్ణులు కావడంతో తల్లిదండ్రులు ఆనందపరవశమయ్యారు.

మాదిగపల్లికి పోయేదారి చెత్త దుర్గంధం, గుంతలమయం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు పట్టణంలోని పెద్ద మసీదు నుండి అరుంధతీ వాడకు పోయె రహదారిలో చెత్త నిండుకొని దుర్గందం వెద జల్లుతోంది. అరుంధతీయ వాడలో కూడా పారిశుద్ధ్యంలెదని, పంచాయితీ కుళాయిల మరమత్తుల కోసం తీసిన గుంటలు పూడ్చకుండా వుండడంతో రాత్రులు ప్రమాదం జరుగుతున్నాయని ఆరుందతీయ స్థానికులు అవేదన వ్యక్తం చెసారు.ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు తెలియజెసినా స్పందన లేదని మా బాధలు వర్ణనాతీతం అని, అరుంధతీవాడలో చెత్త ఎత్తరా అని ప్రశ్నించారు. ఇకనైన స్పందించి పారిశుద్ధ్య పనులు, తీసిన గుంటలు పూడ్చాలని అరుంధతీయ స్థానికులు తెలియజేసారు.

జట్ల కొండూరులో వైసిపికి షాక్

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలంలో జట్ల కొండూరు లో వైసిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. జట్ల కొండూరు గ్రామాల్లో ఉన్న వైకాపా నాయకులు మాజీ కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ చైర్మన్ వెందోటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు వేదయపాలెం సోమిరెడ్డి నివాసంలో విందోటి భాస్కర్ రెడ్డి కు సోమిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గ్రామ రాజకీయల పై పలు విషయాలను చర్చించారు. పలు కుటుంబాలు వైకాపాను వీడి పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.దీంతో గ్రామంలో రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కాక వైసీపీకి షాక్ తగులునుంది.

మేరిగ నామినేషన్‌కు తరలిన రాపూరు మండల నేతలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎంఎల్ సి గూడూరు నియేజక వర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి మేరిగ మురళీధర్ మంగళ వారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మండల వైసిపి నాయకులు తిరుపతి పార్ల మెంట్ మైనారిటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో మండలనాయకులు బండి రత్నాకర్ రెడ్డి, మాదమాల పిచ్చిరెడ్డి, పిట్టబొయిన వేంకట సుబ్బయ్య, బోజ్జనపల్లి కృష్ణా రెడ్డి, అమ్మాయి రమణయ్య, దాసరి రమణయ్య, చిన్నమస్తాన్, చరణ్, రాము, నాయకులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు రాపూరునుండి బయలుదేరి మేరిగ నామినేషన్‌లో పాల్గొన్నారు.

ఇంటింటా వైఎస్ఆర్ సిపి ఎన్నికల ప్రచారంలో మండల నేతలు

విశాలాంధ్ర-రాపూరు : ఎలక్షన్ ప్రచా రంలో భాగంలో రాపూరు లో వైఎస్ ఆర్ సిపి మండల నాయకులు తిరు పతి పార్లమెంట్ మైనారిటీ జిల్లా ప్రదాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా అధ్వర్యంలో మంగళవారం రాపూ రు పట్టణంలో ఇంటింటా తిరిగి జగన్‌ను అందించి నా సంక్షేమ ఫలాలను గుర్తు చెస్తూ కర పత్రాలను అందించారు. వెంకటగిరి వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి గా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి తిరుపతి పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల నాయకులు వైసీపీ సీనియర్ నాయకులు ఏటూరి మురళీమోహన్ రెడ్డి ఏం పిచ్చిరెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి, పట్టణఅధ్యక్షులు గుండు రాఘవయ్య, సీనియర్ నేతలు పాలవల్లి సుభాష్ చంద్రబోస్, తులసి హరి గో పాల్, షాదీమంజీర్ చెర్మన్ గౌస్ పీర్, రాష్ట్ర ఎస్టి,ఎస్సి,బిసి, మైనారిటీ,యునైటెడ్ ఫోరం జిల్లాఅధ్యక్షురాలు సయ్యద్ ఆరీఫా,షేక్ మస్తా న్ పఠాన్ బాబు ఖాన్, షేక్ హట్లేసా హెబ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాడంబరంగా ఇండియా కూటమి అభ్యర్థి నామినేషన్

విశాలాంధ్ర -ఉదయగిరి : ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సోము అనిల్ కుమార్ రెడ్డి నిడారంబంగా నామినేషన్ దాఖలు చేశారు మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సమయంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం చేరుకుని ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని పేర్కొన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశము 10 సంవత్సరాల నుంచి అభివృద్ధి సంక్షేమ లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని విమర్శించారు రాష్ట్రంలో ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు ప్రత్యేక హోదా తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వగల శక్తి ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు నియోజకవర్గంలో సాగునీరు తాగునీరు లేక ప్రజలు వలసలు పోతున్నారని అన్నారు.ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అనేకమందికి ప్రత్యేకంగా పరోక్షంగా ఉపాధి కలుగుతుందన్నారు. నా మీద నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు రుణపడి ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే తప్పనిసరిగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తిరుపతి పార్లమెంట్ సభ్యులు చింత మోహన్ తెలిపారు. మంగళవారం తిరుపతి పార్లమెంటు పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలంలో ఆయన ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం ప్రతి అంశాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే సర్వేపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియదర్శిని కాలేజీ కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి అని ఆయన ప్రకటించారు. ఆయన నామినేషన్ వేసిన వికలాంటిని ప్రచారంలో తిరుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల చంద్రశేఖర్, దుంపల నాగరాజు, దాసరి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో 100% పాస్

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏడా జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 100% పాస్ అయినట్టు ప్రిన్సిపాల్ చెన్నయ్య తెలిపారు మంగళవారం పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలలో ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షలు 35 మంది విద్యార్థులు పాల్గొన్న గా 35 మంది విద్యార్థులు పాస్ అయ్యారన్నారు అందులో తమ పాఠశాలకు చెందిన లక్ష్మీ చరణ్ కు 584 మార్కులు, జాహ్నవికి 582 మార్కులు వచ్చాయని తెలిపారు. అలాగే 19 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా వచ్చాయని తెలిపారు. తమ అధిష్ఠానం ఆదేశాల మేరకు తాము పాఠశాల నడుస్తున్నందున ఈ విజయాన్ని సాధించ గలిగామని, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎండను సైతం లెక్కచేయక... ప్రచారంలో టిడిపి నేతలు...

విశాలాంధ్ర-జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లో మండల పార్టీ అధ్యక్షులు పులి గుంట మధుమోహన్ రెడ్డి, నాయకులు కూరపాటి మాలకొండా రెడ్డి, గ్రంధి రాజగోపాల్ గుప్తా,ఐటీ సెల్ ఏగూరి రఘు, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, తదితరులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి ఎన్డీఏ అభ్యర్థిగా కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు ఎన్నికల పోటీల్లో నిలిచారని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తూ ప్రతి గడపకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన ఎంపీ వేమిరెడ్డి మంత్రాంగం

ఒక్కటైన ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్‌లు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు టిడిపిలోని ముసలానికి తెర పడింది,ఎట్టకేలకు ఎంపీ వేమిరెడ్డి మంత్రాంగం ఫలించింది. ఇంటూరి రాజేష్ , శివరామ్ సహకారంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రకటించి ,ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న నేపథ్యంలో, దీనివల్ల తెలుగుదేశం పార్టీలో ఇబ్బందికర వాతావరణం పొడచూపుతోందనే విషయాన్ని గమనించిన ఆ పార్టీ అధిష్ఠానం హుటాహుటినవేమి రెడ్డిని రాజేష్ వద్దకు మంత్రాంగం నెరప డానికి పంపిన దరిమిలా వేమిరెడ్డి మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కందుకూరుతెలుగుదేశం పార్టీరెబల్ అభ్యర్థి ఇంటూరి రాజేష్ కార్యాలయంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొన్ని గంటలపాటు తిష్ట వేసి ఇంటూరి రాజేష్ కు పలు అంశాలను స్పష్టంగా విశ దపరిచిన నేపథ్యంలో, రాజేష్, శివ రామ్ లు ప్రభాకర్ రెడ్డి చెప్పిన విషయాలను ఆలకించి, వారి ఇరువురు కూడా తెలుగుదేశం పార్టీ కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తో కలసి పనిచేస్తామని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. ట్రబుల్ షూటర్ గా ఈ విషయంలో ఎంపీ

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాలోనే మంచి పేరును పొందడం గమనార్హం.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంత్రాంగం ఎట్టకేలకు ఫలించి బద్ధ శత్రువులుగా ఉన్న ఇంటూరి రాజేష్ ,డాక్టర్ శివరాం, ఇంటూరి నాగేశ్వరరావుల త్రయం కలవడం తో కథ సుఖాంతం అయింది.

కంటైనర్ పై మాట తప్పిన మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్ట్ లో కంటైనర్ టెర్మినల్ చెన్నైకి తరలిపోతే తాను అడ్డుకుంటానని హామీ ఇచ్చిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నేటికీ దానిపై పెదవి విప్పకపోవడం విచారకరమని, మాట తప్పడని సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఎన్నికల ప్రచారం కార్యక్రమం మండలం లోని పోలంరాజు గుంట, అత్రం వారి కండ్రిగ, దువ్వూరు వారి పాలెం గ్రామాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పోలం రాజు గుంటకు రోడ్డ వేసింది తామేనని, అట్టర్ వర్క్ అంటే కూడా రోడ్డు వేసిన తామేనని ఆయన తెలిపారు. అలాగే విద్యుత్ టవర్లకు 50 వేల రూపాయలు ఇస్తుంటే తాను రైతుల పక్షాన పోరాటం చేసి మూడు లక్షల 50 వేల రూపాయలను ఇప్పించడం జరిగిందన్నారు. కృష్ణపట్నం పోర్టుకు సేకరించిన భూములకు తాను ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్దకు రైతులు తీసుకుని వెళ్లి ఏడు లక్షలు ఇప్పించడం జరిగింది అన్నారు. అలాగే తొలిసారిగా రాష్ట్రంలోని సీలింగ్ భూములకు పరిహారం ఇప్పించింది అని గుర్తు చేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి బూడిద, కంటిన టెర్నినల్ కమిషన్, దండుకోవడమే ఆయన చేసిన పని అని ఆయనకు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఆయన తెలిపారు. రాను ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మ సురేంద్ర, మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పాప రెడ్డి శ్రీధర్ రెడ్డి, సూర్యనారాయణ, తోట బాలసుబ్రమణ్యం, బ్రహ్మానందం, నాగార్జున, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవి కుమార్ రెడ్డి, అక్కయ్య, ఏడుకొండలు, సతీష్ నాయుడు, బులిగర్ల శ్రీను, బిజెపి నాయకులు సతీష్ కుమార్ రెడ్డి, పద్మానాభరెడ్డి, ఆవుల శ్రీధర్ రెడ్డి, జనసేన నాయకులు సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మేకపాటి నామినేషన్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ విజయవంతం చేయాలని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు బుధవారం దుత్తలూరు మండలం వెంకటమ్మ పేట అంజనేయ స్వామి దేవస్థానంలో ఉదయం 8 గంటల 45 నిమిషాలకు ప్రత్యేక పూజలు చేసి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్లు సమర్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఎంపీటీసీలు సర్పంచులు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు మండల నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు మహిళలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

సైకిల్ ఎక్కిన మెట్టుకూరు చిరంజీవి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మెట్టుకూరు చిరంజీవిరెడ్డి నారా లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుక బడిన, మెట్ట ప్రాంతమైన మా ఉదయగిరి యోజకవర్గం గడచిన ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికినోచుకోక ఇంకా వెనుకబడిపోయింది.దీనికి కారణం ప్రభుత్వంతో పాటు ఉదయగిరి నియోజకవర్గం సుదీర్ఘకాలం ఒకే కుటుంబానికి చెందిన వారు పరిపాలనలో ఉండటం మరీ ఈ ఐదేళ్ల కాలంలో మరింత దయ నీయ స్థితికి చేరింది. ప్రభుత్వంలో ఉండి కూడా ప్రజ లకు ఎలాంటి సహాయ సహకారం అందించలేక ఈ 5 సంవత్సరాలు మనోవ్యధకు గురికావడంజరిగింది.దేవుడిదయవల్ల నాకు ఒక్క అవకాశం వస్తే మెట్టప్రాంత ప్రజల దశాబ్దాల కలలను సాకారం చేసుకునేలా సేవ చేయగలనని నమ్మి ఆదిశగా ప్రయత్నించాను.అయినా తిరిగి అదే కుటుంబమునకు చెందిన వారికి టికెట్టు ప్రకటించడం గడిచిన 8 నెలలు యథావిధిగా వారి అహంకార పూరిత వైఖరి మా ఉదయగిరి నియోజకవర్గ ప్రాంత అభివృద్ధిని, పేదప్రజల క్షేమాన్నీ కాంక్షించే నాకు మనోవేదన కలిగిస్తూ వచ్చినది అని ఏపీ రాష్ట్ర పోలీస్.ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధే ప్రాధాన్యతగా,మా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలే శిరోదార్యంగా భావించి, జగన్మోహన్ రెడ్డిమీద నాకున్న అపార గౌరవాన్ని సైతం పక్కన పెట్టి బాధాతప్తహృదయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేడు రాజీనామా చేయడం జరిగింది.చాలా రోజులుగా నాకు జరుగుతున్న అవమానకరమైన రాజకీయసమీకరణాలను చూశాక రాజకీయాలకు దూరంగా ఉండాలని మొదట నిర్ణయించుకుని మౌనంగా ఉండిపోవడం జరిగింది.కానీ గత రెండు సంవత్సరములుగా మా ఉదయగిరి నియోజకవర్గంలోతనసొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానమును సంపాదించుకున్న కాకర్ల సురేష్ సేవాభావాన్ని గుర్తించి ,నా వల్ల కాకపోయినా కనీసం నాప్రాంత ప్రజలకు మంచి జరగాలంటే ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు రాజకీయాలకుఅవసరం అని భావించి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి సురేష్ కిఅదేవిధంగా మనప్రాంతంలో గడచిన కొన్నిసంవత్సరములుగా వాటర్‌ప్లాంట్లు ఏర్పాట్లు లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినిఎంపీఅభ్యర్థిగా వారినిగెలిపించుకునేలానా మద్దతు ప్రకటించాలని నిర్ణయించుకున్నాను. ప్రజాసేవలో ఒకే బావసారూప్యత కలిగిన వీరిద్దరి నాయకత్వంలో మాఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగితీరుతుందని నాకు సంపూర్ణ విశ్వాసం కలగడంతో, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాతమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వారి కుమారుడు నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు.

మీ ఓటు ఎవరైనా వేస్తే...- అందుబాటులో టెండర్ ఓటు

- ఒక పోలింగ్ కేంద్రానికి 20 టెండర్ బ్యాలెట్లు

విశాలాంధ్ర - కొండాపురం : ప్రజాస్వామ్యంలో ఓటును వజ్రాయుధంగా పిలుస్తారు. దేశంలో 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే పోలింగ్ సమయంలో ఓటరు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రంలోకి వెళితే పోలింగ్ సిబ్బంది మీ ఓటు ఇదివరకే పోల్ అయిందని చెప్పవచ్చు. ఇటువంటి సందర్భంలో నిజమైన ఓటరు వేసే ఓటును టెండర్ ఓటు అంటారు. ఈ పరిస్థితుల్లో టెండర్ ఓటింగ్ ద్వారా ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. టెండర్ ఓటు గురించి ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961 చట్టంలోని సెక్షన్ 49 పి నందు తెలపబడి ఉంది. ఓటు కోల్పోయిన వ్యక్తికి టెండర్ ఓటు అవకాశాన్ని కల్పించే అధికారం ప్రిసైడింగ్ అధికారి పరిధిలో ఉంటుంది. నిబంధనలు అనుసరించి ఆ ఓటరు గుర్తింపుకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారి సంతృప్తి చెందిన మీదట టెండర్ ఓటు ఇస్తారు. ఈ టెండర్ ఓటును ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో వేయడానికి వీలుపడదు. బ్యాలెట్ పేపర్ పై వేయాల్సి ఉంటుంది. ఇటువంటి టెండర్ బ్యాలెట్ లను పిఓ ప్రత్యేకంగా కవర్ నందు భద్రపరిచి రిటర్నింగ్ అధికారికి అందజేస్తారు. ఒక పోలింగ్ కేంద్రానికి 20 టెండర్ బ్యాలెట్ పేపర్లు ఇస్తారు. ఈ సమాచారాన్ని అందరూ ఓటర్లు గమనించగలరు.